APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 07-12-2024 | సంపుటి : 15 | సంచిక : 150 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## టిడిపి కూటమి, వైకాపా దొందూదొందే

2లో

డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి




## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భ-యంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

- ఎడిటర్, నీలగిరివార్త.


# ప్రజల రక్షణే లక్ష్యం కావాలి

- పోలీసు శాఖ వేడుకల్లో సీఎం రేవంత్ పిలుపు
- ప్రకృతి విపత్తులకు ప్రత్యేక వింగ్ ఏర్పాటు
- డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం మోపాల్సిందే..
- పోలీసు శాఖకు పూర్తి స్వేచ్ఛ, బడ్జెట్ ఇస్తున్నాం..
- సైబర్ సెక్యూరిటీ వ్యవస్థ పటిష్టంగా ఉండాలి
- ప్రజా సేవకే ప్రాధాన్యమివ్వాలని సీఎం ఉద్బోధ



**నీలగిరివార్త - హైదరాబాద్ :**

సమాజంలో కొత్త పుంతలు తొక్కుతున్న నేరాలను అరికట్టడంలో సరికొత్త వ్యూహాలతో ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రాష్ట్ర పోలీసు శాఖకు సూచించారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న సైబర్ క్రైమ్స్, డ్రగ్స్ మహమ్మారిని నిరోధించడానికి పోలీసు శాఖలో సుశిక్షితులైన వారితో ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి రాజ్యాంగ స్ఫూర్తిని, పోలీస్ రైజింగ్ డేను స్మరిస్తూ, ప్రజా సేవ కోసం ఎక్కువ సమయం విధి నిర్వహణలో ఉంటున్న హోంగార్డులకు ముఖ్యమంత్రి గారు ఈ సందర్భంగా పలు వరాలను ప్రకటించారు. ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా హోం శాఖ విజయాలపై నెక్లెస్ రోడ్డు హెచ్ఎండీఏ మైదానంలో నిర్వహించిన సదస్సులో ముఖ్యమంత్రి గారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారితో కలిసి పాల్గొన్నారు. పోలీసు శాఖలోని వివిధ విభాగాలు, డాగ్ స్క్వాడ్‌లు ఇచ్చిన ప్రదర్శనలను తిలకించారు. ఆయా విభాగాలు వినియోగించే ఆయుధాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన పరికరాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. ట్రాఫిక్ అసిస్టెంట్స్‌గా నియమితులైన ట్రాన్స్‌జెండర్ అభ్యర్థులకు నియామక పత్రాలను అందించారు. అనంతరం ముఖ్యమంత్రి గారు సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ.. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను నిరోధించడంలో కొంత ప్రగతి సాధించినప్పటికీ ప్రస్తుత చర్యలు సరిపోవు. మరింత కఠినంగా వ్యవహరించాల్సి ఉంది. డ్రగ్స్, సైబర్ క్రైమ్స్ వంటి కేసుల్లో న్యాయస్థానాల్లో కఠిన శిక్షలు పడే విధంగా స్పెషల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి సుశిక్షితులైన అధికారులను నియమించాలి. ఈ కేసుల కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నాం. హైదరాబాద్ నగరంలో ప్రధానంగా కాలుష్యం తగ్గించడం, ట్రాఫిక్ ను నియంత్రించాల్సిన అవసరం ఎంతో ఉంది. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ట్రాన్స్ జెండర్లు అడుక్కునే దృశ్యాలను గమనించి, వారు ఆత్మగౌరవంతో బతకడానికి, జనజీవన స్రవంతిలో చేర్చాలన్న ఉద్దేశంతో ట్రాఫిక్ అసిస్టెంట్స్‌గా విధుల్లోకి తీసుకోవడం జరిగింది. సమాజంలో వారు వివక్షకు గురికావొద్దు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్న పోలీసు ఉన్నతోద్యోగులకు పరిహారం చెల్లిస్తున్నట్టుగానే, హోం గార్డులు ఎవరైనా ప్రమాదవ శాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని నిర్ణయించాం. అలాగే, హోం గార్డులకు రోజుకు 921 రూపాయలు చెల్లిస్తుండగా, ఇకనుంచి 1000 రూపా-యలకు పెంపు. వీక్లీ పరేడ్ అలవెన్స్ రూ.100 నుంచి రూ.200 కు పెంపు. ప్రభుత్వ ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు అందుతున్నట్టుగా హోం గార్డులకు ఆ సౌకర్యాలు లేని కారణంగా వారి కుటుంబాలను రాజీవ్ ఆరోగ్యశ్రీ అమలు చేస్తాం. ఇవన్నీ జనవరి ఒకటి నుంచి అమలు చేస్తాం. పోలీసు పిల్లలు సైతం ఉన్నతమైన విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతో నేషనల్ డిఫెన్స్ అకాడమీ, కేంద్రీయ విద్యాలయాలు, సైనిక్ స్కూళ్లకు తీసిపోకుండా వచ్చే విద్యా సంవత్సరం నుంచి 50 ఎకరాల్లో పోలీస్ స్కూల్ ప్రారంభిస్తున్నాం. ఎక్కడి నుంచి వచ్చారంటే పోలీస్

మిగతా 2వ పేజీలో...




# కాంగ్రెస్ కక్ష్య!

- కేసీఆర్ పాలనపై ప్రభుత్వ పెద్దల కక్షలు, కార్పణ్యాలు
- తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చి విధ్వంసం
- కేసీఆర్ నిర్మించాడనే కోపంతో అంబేద్కర్ విగ్రహంపై నిర్లక్ష్యం
- కాకతీయ కళాతోరణంపై కుల వివక్ష
- చార్మినార్ ఆనవాళ్లను చెరిపేయాలనే కుట్రలు
- సర్కారు తీరుపై బీఆర్ఎస్ నేత దాసోజు ఘాటు విమర్శలు
- చివరగా భర్తృహరి శ్లోకం ఉటంకింపు



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

బాబాసాహెబ్ విగ్రహాన్ని కేసీఆర్ నిర్మించాడనే కోపంతో అవమానం చేస్తున్నడు భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి రాజ్యాంగబద్ధమైన కుర్చీలో కూర్చుని అధికారాన్ని అనుభవిస్తూ పై కక్షతో రాజ్యాంగ నిర్మాతకు చెందిన ప్రపంచంలోనే అతిపెద్ద విగ్రహానికి కనీసం దండ కూడా వేయకుండా అవమానించడం కనీసం ప్రజలను సందర్శించకుండా నియంత్రించడం ఘోర తప్పిదం. వ్యక్తులపై కోపంతో, చరిత్రను విధ్వంసం చేయాలనుకోవడం, దేశానికి తలమానికమైన నేతను అవమానించడం క్షమించరాని నేరం. రాజ్యాంగం ఇచ్చిన పదవులను అనుభవిస్తూ, రాజ్యాంగ నిర్మాతను అగౌరవపర్చడం ప్రభుత్వ మూర్ఖత్వానికి, అవివేకానికి, ఫ్యాక్షన్ మనస్తత్వానికి, అప్రజాస్వామిక, ఫ్యూడల్ నియంతృత్వ ధోరణులకు నిదర్శనం. భారతరత్న అంబేద్కర్‌కే ఈ దుస్థితి ఎదుర్కోవాల్సి వస్తే, సామాన్య జనం పరిస్థితి ఏమిటి? అన్న దాసోజు శ్రవణ్ ఈ ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించడం, దళిత, గిరిజన, బహుజన వర్గాల పట్ల ప్రభుత్వ పెద్దలకున్న చిన్నచూపు స్పష్టమౌతుందని అన్నారు. కనీసం రాజ్యాంగ నిబద్ధత ఉండాల్సిన చీఫ్ సెక్రటరీ తదితర ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు కూడా జరుగుతున్న ఘోరాన్ని సరిదిద్దక ప్రేక్షకపాత్ర పోషించడం శోచనీయం. పూర్వకాలంలో భారతదేశంపై విదేశీయులు దండయాత్రలు చేసి, దేవతావిగ్రహాలను విధ్వంసం చేసినట్లు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేపంథాలోపయనిస్తూ తెలంగాణ చరిత్రపై దాడి చేస్తుండు, ఉద్యమ చిహ్నాలపై దాడి చేస్తుండు.

**చివరగా భర్తృహరి శ్లోకం..**

తివిరి యిసుమున తైలంబు దీయవచ్చు. దవిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చు. తిరిగి కుందేటి కొమ్ము సాధింపవచ్చుచేరి మూర్ఖుల మనసు రంజింపరాదు. అని భర్తృహరి శ్లోకాన్ని వినిపించారు.

# హరీశ్‌రావుతో పోలీసుల ఓవరాక్షన్

- దురుసుగా మాట్లాడిన కానిస్టేబుల్
- కానిస్టేబుల్ వైఖరిపై హరీశ్‌రావు ఆగ్రహం
- చేసిన ఓవరాక్షన్ చాలు తమాషాలు చేస్తున్నారా?
- ఇక స్టేషన్‌కు నడవండి అంటూ అమర్యాదగా మాటలు, ప్రవర్తన



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటి వద్ద పోలీసుల హడావుడిని ప్రశ్నించిన మాజీమంత్రి హరీశ్‌రావును అదుపులోకి తీసుకునే విషయంలో పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించారు. అక్కడ ఎలాంటి ఆందోళన జరగకున్నా, కార్యకర్తలు హడావుడి చేయకపోయినా పోలీసులు దూకుడుగా ప్రవర్తించారు. సాక్షాత్తూ ఓ కానిస్టేబుల్ హరీశ్‌రావు పట్ల దురుసుగా ప్రవర్తించాడు. చేసిన ఓవరాక్షన్ చాలు తమాషాలు చేస్తున్నారా? ఇప్పటి వరకు చేసింది చాలు. స్టేషన్‌కు నడవండి అంటూ అమర్యాదగా ప్రవర్తించాడు. అలా అనడం మర్యాదకాదని చెప్పాల్సిన సీఐ సైతం వారించకుండా చూస్తుండిపోయారు. కానిస్టేబుల్ వైఖరిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓ కానిస్టేబుల్‌గా మీరు అలా మాట్లాడొచ్చా? మాజీ మంత్రినైన నన్ను ఇప్పటివరకు చేసింది చాలని అంటారా? ఇదేం విధానం? అంటూ ఆయన వైఖరిని తీవ్రంగా నిరసించారు. దీంతో పోలీసులకు హరీశ్‌రావుకు

మిగతా 2వ పేజీలో...



# 8న గులాబీ గుంపు మీటింగ్!

- పార్టీ శ్రేణులతో అధినేత కేసీఆర్ భేటీ
- బీఆర్ఎస్ అధికారిక ప్రకటన
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో సంయుక్త సమావేశం
- రాష్ట్రంలో పరిస్థితులు, అసెంబ్లీ సమావేశాలపై చర్చ

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

తెలంగాణ మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ఈనెల 08న కీలక సమావేశం నిర్వహించనున్నట్టు బీఆర్ఎస్ అధికారికంగా ప్రకటించింది. ఆదివారం రోజు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలతో సంయుక్త సమావేశం జరగనున్నట్టు తెలిపారు కేటీఆర్. రాష్ట్రంలో తాజా పరిస్థితులు అసెంబ్లీ, మండలి సమావేశాలపై కార్యచరణపై చర్చించనున్నట్టు సమాచారం. మరోవైపు ఈ సారి సమావేశాలకు కేసీఆర్ కూడా హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది. కేసీఆర్ అసెంబ్లీకి హాజరైతే అసెంబ్లీలో వాదోపవాదనలు జరుగుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య వాదోపవాదనలు నడుస్తున్నాయి. ఇక కేసీఆర్ కూడా ఎంట్రీ ఇస్తే రచ్చ రంబోలే అని చెప్పవచ్చు. అసెంబ్లీకి కేసీఆర్ హాజరవుతారా? లేదా అనేది ఎల్లుండి ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో జరిగే సమావేశంలో తెలువనుంది.



# రేవంత్ రెడ్డి చేస్తున్నది అదే తప్పు!

- ఆయన తీరు మాజీ సీఎం కేసీఆర్‌ను పోలినట్లుందని కొందరి విశ్లేషణ
- కలిసేందుకు వచ్చిన నేతలకు సమయం కేటాయించకపోవడం, అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో పలువురు అసంతృప్తి

**చెన్నూరిఅన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా తన తొలి ఏడాదిని పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించి న విజయోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. అయితే, ఆయన పాలనలో ఇటీవల కొన్ని మార్పులు కనిపిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆయన తీరు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పోలి ఉందని కొందరు విశ్లేషిస్తున్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అందుబాటులో లేకపోవడం, పార్టీ నేతలతో సరైన కమ్యూనికేషన్ లేకపోవడం వంటి

మిగతా 2వ పేజీలో...



# ఒక్క పింఛన్ ఇచ్చారా? ఒక్క రేషన్ కార్డు ఇచ్చారా?

- ప్రభుత్వానికి సంబరాలు ఎందుకు!
- ఒక్క ఇల్లు కూడా ఇవ్వని కాంగ్రెస్ సర్కారు
- ఏడాది పాలన పూర్తిగా విఫలం
- రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసింది
- ప్రతిపక్షాలను తిట్టడం తప్ప చేసింది శూన్యం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి - నీలగిరివార్త:**

ఏడాది రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాల పై కామారెడ్డిలో బైక్ ర్యాలీ సందర్భంగా బీజేపీ నాయకులు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని బీజేపీ కార్యకర్తలు ఏడాది రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పట్టణంలోని పురవిధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. సిఎస్ఐ గ్రౌండ్ నుండి ప్రారంభం అయిన బైక్ ర్యాలీ కొత్త బస్ స్టాండు, నిజాం సాగర్ చౌరస్తా, కమాన్, స్టేషన్ రోడ్, పొట్టి శ్రీరాములు విగ్రహం,జేపిఎన్ విగ్రహం, పాంచ్ చౌరస్తా, పెద్ద బజార్ మీదుగా దేవునిపల్లి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ 6 గ్యారెంటీలు అని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 66 అబద్ధపు మాటలతో పబ్బం గడుపుతుంది తప్ప ప్రజాపాలన చేయటం లేదనీ అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి కొత్తగా ఒక్క పించన్, ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ప్రభుత్వానికి సంబరాలు ఎందుకు అని ప్రశ్నించారు. ఒక్క లబ్దిదారుడికి కూడా సొంత ఇంటి కళ నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం



ఇందిరమ్మ పాలన అంటే ఇదేనా నమూనా అని ప్రశ్నించారు. ఏడాది పాలన పూర్తిగా విఫలం అయ్యింది అని, రాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి నెట్టేసిందనీ అన్నారు. ప్రతిపక్షాలను తిట్టడం తప్ప యాడాది కాలంగా రేవంత్ రెడ్డి చేసింది యేమి లేదనీ అన్నారు.

# టిడిపి కూటమి, వైకాపా దొందూదొందే

- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి
- రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం : గౌతు సత్యేంద్ర బాబు
- తల్లికి వందనం నిల్.. తండ్రికి ఇంధనం ఫుల్ : షేక్ మస్తాన్ వలి
- అన్నదాత సుఖీభవ పథకం అన్నదాత దుఃఖీభవ పథకమైంది : షేక్ సైదా
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ ఊసేలేదు : కైపు వెంకటకృష్ణారెడ్డి
- ఉచిత ఇసుక విధానం ఉత్తుత్తి విధానంగా మారింది : బిఆర్ గౌస్
- ఒక్కొక్క మండలానికి 4 మద్యం షాపులకు 40 బెల్టు షాపులు : పాలపర్తి విజేష్ రాజ్
- శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి : శ్రీపతి ప్రకాశం
- వైకాపా ఎంఎల్ఏలు అసెంబ్లీకి వెళ్లేందుకు జంకుతున్నారు : బొడ్డు సతీష్



**(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్), బ్యూరో ఇంచార్జీ - నీలగిరివార్త :**
టిడిపి కూటమి,వైకాపా పార్టీలు దొందూ దొందే అని,ఒకటి అరచేతిలో వైకుంఠం చూపిస్తే,మరొకటి కైలాసంచూపిస్తున్నాయని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసి రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఎర్రగొండపాలెంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ 6 పథకాలు అట్టర్ ఫ్లాప్ అయినట్లుగా,నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను టిడిపి కూటమి నమ్మించి మోసం చేస్తుందన్నారు. అలాగే తల్లికి వందనం నిల్ ..తండ్రికి ఇంధనం ఫుల్ అన్నట్లుంది. అన్నదాత సుఖీభవ పథకం అన్నదాత దుఃఖీభవ పథకంగా తయారయింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ ఊసే లేదు. ఉచిత ఇసుక విధానం ఉత్తుత్తి విధానం అయింది. మండలానికి 4 మద్యం షాపులు,40 బెల్టు షాపులు అన్నవిధంగా మద్యం పాలసీ తయారయింది.శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. వైకాపా ఎంఎల్ఏలు అసెంబ్లీకి పోకుండా తమ బాధ్యతను విస్మరించారు. రాష్ట్రఅభివృద్ధి కాంగ్రెసుతో సాధ్యమని మన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు,మార్కాపురం సమన్వయకర్త షేక్ సైదా మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత శాంతి భద్రతలు క్షీణించాయని చెప్పారు. అనంతరం ముఖ్యనేతలందరూ పైన పేర్కొన్న విధంగా మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ షేక్ ఖాసింసా సభాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ ఖలీల్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సొంఠి శ్రీనివాసరెడ్డి ప్రకాశం జిల్లా మహిళా విభాగపు జిల్లా అధ్యక్షురాలు షేక్ రిహానా భాను, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రవి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల మోసేబాబు పెద్దారవీడు కాంగ్రెస్ నాయకులు మన్నెం ప్రసన్నరాజు,జిల్లా అధికార ప్రతినిధి వేణు రాజు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నలదాసు ప్రవీణ్ కుమార్,పెద్దారవీడు నాయకులు కొట్టారు కొండయ్య, కాంగ్రెస్ పార్టీ పొదిలి పట్టణ అధ్యక్షులు ముల్ల. జిలాని, కొనకలమిట్ల అధ్యక్షులు ఇమ్మానియేల్‌యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ మౌలాలి, నాయబ్ రసూల్, ఎర్రగొండపాలెం నాయ కులు దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి, పోలు మరియమ్మ,పోలా అమల,మేండ్రగూటీ. బాల గురవమ్మ,మేండ్రగూటీ.శకుంతల, గార్లపాటి ఏసు మరియమ్మ,పోలు పద్మ,ఒచికు కరుణమ్మ,గార్లపాటి తిరుమలయ్య,గోగంటి ప్రభాకర్ రెడ్డి,మండ్ల పెద్ద కాశయ్య ,షేక్ హస్మ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా క్వార్టర్స్ కేటాయింపు..



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మందమర్రి ఏరియాలోని సి.ఈ.ఆర్ క్లబ్ వేదికగా శుక్రవారం సింగరేణి ఎన్ సిడబ్లు ఎ ఉద్యోగులకు క్వాటర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియలకు సంబంధించి 99 క్వాటర్స్ కు గాను 130 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఉద్యోగి సీనియార్టీ ప్రకారం 29 మంది మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాల ఎన్.సి.డబ్ల్యూ.ఎ ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్స్ కేటాయించడం జరిగిందని పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్ తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీ.జీ.ఎం ఐ.ఇ.డి రాజన్న, డి.వై.పి.ఎం మైత్రేయ బంధు, రాజలింగు ఓ.ఎస్ తదితరులు పాల్గొన్నారు.

# నాటి పరిస్థితులు నేడు లేవు




**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మందమర్రి సి ఇ ఆర్ క్లబ్ వేదికగా శుక్రవారం గైర్హాజరైనా ఉద్యోగులకు ఏరియా ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల నడుమ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ భూగర్భ గనులలో హాజరు శాతాన్ని పెంచి సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి పాటుపడాలని తమ తల్లిదండ్రులైన మాజీ కార్మికులు ఉద్యోగులు విధులు నిర్వహించిన సమయంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవన్నారు. కాసిపేట ఒకటి రెండోవ గనులలో కనీసం వంద మస్టర్లు చేయని గైర్హాజరు ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టమని అన్నారు. తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమయంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని, కావున ప్రతి ఒక్క ఉద్యోగి తమ యొక్క హాజరు శాతాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని అన్నారు. సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడ లేవని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇప్పటి నుండి అయినా ఉద్యోగులు ప్రతినెల 20 మస్టర్ల చేయాలని స్నేహపూర్వకంగా సూచించారు. కౌన్సిలింగ్ కు 250 మందికి గాను 100 మంది గైర్హాజరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. మరో 150 మంది రాలేదు. ఈ కార్యక్రమంలో సీ.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా హాస్పిటల్ డాక్టర్ జయవాని, డి.వై.పి.ఎం విశ్రాంత్, ఏఐటీయూసీ నాయకులు బానయ్య, సింగరేణి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# భద్రత వారోత్సవాలకు ఏర్పాట్లు..



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన రక్షణ సేఫ్టీ రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 9వ తేదీ నుండి 19 వ తేదీ వరకు జరుగనున్న 55వ భద్రత పక్షోత్సవాలకు సంబంధించిన సమావేశంలో ఏరియా, ప్రాజెక్ట్ అధికారులు, ఏజెంట్లు, గని మేనేజర్లు, రక్షణ అధికారులు, ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భద్రత పక్షోత్సవా లలో చేబట్టబోయే కార్యక్రమాల గురించి, అధికారులకు జిఎం వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, ఏరియా ప్రాజెక్ట్ ఆఫీసర్లు, ఏజెంట్లు, గని మేనేజర్లు, సేఫ్టీ ఆఫీసర్లు, ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆఫీసర్లు, పాల్గొన్నారు.

# ప్రజల రక్షణే లక్ష్యం కావాలి

మొదటిపేజీ తరువాయి..

స్కూల్ నుంచి వచ్చామని సగర్వంగా చెప్పుకునే స్థాయిలో తీర్చిదిద్దుతాం. సమాజానికి ఎన్నో సేవలు అందిస్తున్న పోలీసు ఉద్యోగం అంటే మీకు ఉపాధి కాదు. ఇదొక భావోద్వేగం. ప్రభుత్వ ప్రతిష్టను కాపాడే బాధ్యత మీపైన ఉంది. ఫ్రెండ్లీ పోలీసు అంటే... బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి. బాధితులు, అన్యాయానికి గురైన వారి పట్ల గౌరవంగా వ్యవహరించాలి. కబ్జాలు, హత్యలు, ఆర్థిక నేరగాళ్ల పట్ల కఠినంగా వ్యవహరించాలి. నేరగాళ్లకు ప్రొటోకాల్ పాటిస్తే మీరు మీ విధులను నిర్వర్తించలేరు. సమాజంలో ఎక్కువ సేవలు అందిస్తున్నది పోలీసులే. అలాగే ఎక్కువ విమర్శలు ఎదుర్కొనేది కూడా పోలీసులే. యూనిఫామ్ ఫోర్స్ అంటే క్రమశిక్షణతో ఉండాలి. మీకేవైనా సమస్యలు ఉంటే వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రజల సమస్యలను పరిష్కరించే మీకు సమస్యలు ఉండొద్దు... అని ముఖ్యమంత్రి వివరించారు.

# రేవంత్ రెడ్డి.. అదే తప్పు!

మొదటిపేజీ తరువాయి..

అంశాలు అప్పట్లో పెద్దచర్చకు దారితీశాయి. ముఖ్యంగా తనను కలిసేందుకు వచ్చిన నేతలకు సమయం కేటాయించకపోవడం, అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం వంటి వాటితో పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పుడు, రేవంత్ పాలనలో కూడా ఇలాంటి సరళి కనిపిస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రేవంత్ తన అధికారంలో పటిష్టమైన సొంత టీమ్‌ను ఏర్పాటు చేయకపోవడం,విపక్షాల విమర్శలకు సమాధానం చెప్పేందుకు తగిన వ్యూహాన్ని రూపొందించకపోవడం వంటి అంశాలు ఆయన నాయకత్వానికి మైనస్‌గా మారుతాయని విశ్లేషకులు చెబుతున్నారు. అలాగే, పార్టీ నేతలు, ఇతర వర్గాల ప్రజలతో సమయాన్ని కేటాయించక పోవడం, అపాయింట్‌మెంట్‌ల కోసం గంటల తరబడి వేచి ఉండే పరిస్థితి కూడా వ్యతిరేకతను తెచ్చిపెడుతుందంటున్నారు. కేసీఆర్ మాదిరిగా పాలనసాగించడం రేవంత్‌కు తగిన మార్క్ సాధించడానికి అవరోధంగా మారవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ప్రజలకు, పార్టీకి అందుబాటులో ఉండి సమస్యలను ప్రత్యక్షంగా అర్థం చేసుకోవడం, సమయం కేటాయించడం వంటి అంశాల్లో మార్పు తీసుకురావాల్సిన అవసరం, ఒక ప్రత్యే కమైన నాయకత్వ శైలిని చూపడం రేవంత్‌కు అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి : ఐక్య సంఘాలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మందమర్రి మండలంలోని గ్రామాలు, పట్టణ కేంద్రంలో అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. ఆదిల్ పేట్ గ్రామంలో మాజీ జెడ్పీటీసీ వేల్పుల రవి పంచశీల జండా ఆవిష్కరించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని సింగరేణి పాఠశాల ఎదుట మందమర్రి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహశీల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అన్ని కుల సంఘాలు పాల్గొన్నాయి. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మొయ్య రాంబాబు పంచశీల జండా ఆవిష్కరణ చేయగా దిలీప్ కుమార్ బుద్ధుని విగ్రహాన్నికి మాల వేసి బుద్ధ వందనం పఠించారు. తహశీల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజశేఖర్ లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరివారని, ప్రపంచ దేశాలు అంబేద్కర్ ను గుర్తించాయి అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ సేవలను మారువలేనివని అన్నారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక



తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం అందించాలనే లక్ష్యంతో రాజ్యాంగాన్ని మనకు ప్రసాదించారని అన్నారు. సమాజంలో వివక్షను రూపుమాపేందుకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన యోధుడు అంబేద్కర్ అని ఆయన అందరికీ ఆదర్శమూర్తి అని అన్నారు. మహనీయుడను స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి సమిష్టిగా చేయడం ద్వారా మాత్రమే మహనీయునికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి రాములు, కోడం శ్రీనివాస్, దిలీప్ కుమార్, బండ రవి, నాగుల దుర్గన్న, పల్లె నర్సింహులు, కనకం రవీందర్, వీర స్వామి, వెల్తురి శ్రీనివాస్, కొలుగురి విజయ్, నెరువట్ల శ్రీనివాస్, ముల్కల రాజేంద్రప్రసాద్, మంతెన భూమయ్య, పెద్దపెల్లి





సత్యనారాయణ, పెద్ది రాజన్న, ఉపేందర్, సారంగ పణి, ఇబ్రహీం, కలిమ్, సలాం, పాల్గొన్నారు.

**దలిత్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అన్నదానం..**
చెన్నూరు మాదిగ దలిత్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అధ్యక్షుడు మంతెన సుమన్ వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా





కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి శ్రీనివాస్, రామంచ తిరుపతి, ఏర్పుల కిరణ్, రామ్ వేణు, గాలి పెల్లి సురేందర్, డిజె స్వామి, కన్నూరి రాంబాబు, మూలకాల రమేష్, రామంచ వెంకటేష్, చొప్పదండి జోష్ తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ నిర్మాణ దార్శనికుడు అంబేద్కర్

- డా.నర్రెడ్డి తులసిరెడ్డి
- బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి : గౌతు సత్యేంద్ర బాబు
- అంబేద్కర్ గొప్ప మేధావి : షేక్ మస్తాన్ వలి
- అంబేద్కర్ ఒక యోధుడు : షేక్ సైదా

**(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్), బ్యూరో ఇంచార్జీ - నీలగిరివార్త :**
బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని మాజీ రాజ్యసభ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మీడియా కమిటీ చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి స్మరించుకున్నారు.శుక్రవారం నాడు ఎర్రగొండ పాలెం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ షేక్ ఖాసింసా నేతృత్వంలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మీడియా కమిటీ చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి, ఏపీసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలి, ఏపీసీసీ జనరల్ సెక్రెటరీ, ప్రకాశంజిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గౌతు సత్యేంద్రబాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు, మార్కాపురం సమన్వయకర్త షేక్ సైదా పాల్గొన్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ దోపిడీకి గురైన వారి సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేశాడ



న్నారు. అనంతరం షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. తదుపరి గౌతు సత్యేంద్రబాబు మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల ఐక్యత,హక్కులకు నిదర్శనం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అని ఆయన పేర్కొన్నారు.అంబేద్కర్ స్ఫూర్తి,ఆలోచన, ఆశయాలను దేశ యువత మార్గదర్శిగా ఎంచుకోవాలంటూ ఈ సందర్భంగా ఆయన యువతకు పిలుపునిచ్చారు.చివరగా జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ అంబేద్కర్ ఒక దేశ రక్షకుడు యోధుడని,అతని ఆలోచనలు మనకు స్ఫూర్తినిస్తయన్నారు.అవి భావిత రాల భవిష్యత్తుకు దోహదపడతాయన్నారు. తదుపరి కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ ఖలీల్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ఎప్పటికీ మనల్ని న్యాయమైన, న్యాయమైన సమాజం వైపు నడిపిస్తుంది అంటూ ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలు ఒంగోలు బి.రమేష్ బాబు, సంతనూతలపాడు పాలపర్తి విజేష్ రాజ్ దర్శి కైపు వెంకట కృష్ణారెడ్డి, కొండేపి శ్రీపతి సతీష్, జిల్లా మాజీ అధి









కార ప్రతినిధి బొడ్డు సతీష్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సొంఠి శ్రీనివాసరెడ్డి ప్రకాశం జిల్లా మహిళా విభాగపు జిల్లా అధ్యక్షురాలు షేక్ రిహానా భాను, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్య దర్శి దాసరి రవి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల మోసేబాబు పెద్దారవీడు కాంగ్రెస్ నాయకులు మన్నెం ప్రసన్నరాజు, జిల్లా అధికార ప్రతినిధి వేణు రాజు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నలదాసు ప్రవీణ్ కుమార్,పెద్దారవీడు మండల పార్టీ సీనియర్ నాయకులు కొట్టారు కొండయ్య, కాంగ్రెస్ పార్టీ పొదిలి పట్టణ అధ్యక్షులు ముల్ల జిలాని, కొనకలమిట్ల మండల పార్టీ అధ్యక్షులు ఇమ్మానియేల్ యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ మౌలాలి, నాయబ్ రసూల్ ,ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి, పోలు మరియమ్మ, పోలా అమల, మేండ్రగూటీ. బాల గురవమ్మ, మేండ్రగూటీ. శకుంతల, గార్లపాటి ఏసు మరియమ్మ, పోలు పద్మ,ఒచికు కరుణమ్మ,గార్లపాటి తిరుమలయ్య, గోగంటి ప్రభాకర్ రెడ్డి, మండ్ల పెద్ద కాశయ్య ,షేక్ హస్మ తదితరులు పాల్గొన్నారు.

# మెడబలిమి వివాహ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

**వధూవరులను ఆశీర్వదించిన తులసిరెడ్డి, సైదా, సత్యేంద్ర,మస్తాన్‌లు**

**(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్), బ్యూరో ఇంచార్జీ - నీలగిరివార్త :**
శుక్రవారం నాడు ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో గల వైష్ణవి గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెడబలిమి వెంకటేశ్వరరావు కుమార్తె వివాహ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా ముఖ్య శ్రేణులంతా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా కమిటీ చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలి,కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా ఇన్చార్జి గౌతు సత్యేంద్ర బాబు,జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ సైదా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎర్రగొండపాలెం మండల కన్వీనర్ షేక్ ఖాసింసా,జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ ఖలీల్ మరియు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ " సొంఠి శ్రీనివాసరెడ్డి " ప్రకాశంజిల్లా మహిళా విభాగపు జిల్లా అధ్యక్షురాలు " షేక్ రిహానా భాను ", యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి " దాసరి రవి "జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు " వలపర్ల మోసేబాబు " పెద్దారవీడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నెం ప్రసన్నరాజు, జిల్లా అధికార ప్రతినిధి " వేణు రాజు " యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నలదాసు ప్రవీణ్ కుమార్,పెద్దారవీడు మండల పార్టీ సీనియర్ నాయకులు కొట్టారు కొండయ్య,



కాంగ్రెస్ పార్టీ పొదిలి పట్టణ అధ్యక్షులు "ముల్ల.జిలాని ",కొనకలమిట్ల మండల పార్టీ అధ్యక్షులు " ఇమ్మానియేల్ " యూత్ కాంగ్రెస్ నాయకులు " షేక్ మౌలాలి ", నాయబ్ రసూల్ ,ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి, పోలు మరియమ్మ,పోలా అమల,మేండ్రగూటీ. బాల గురవమ్మ,మేండ్రగూటీ.శకుంతల, గార్లపాటి ఏసు మరియమ్మ,పోలు పద్మ,ఒచికు కరుణమ్మ,గార్లపాటి తిరుమలయ్య,గోగంటి ప్రభాకర్ రెడ్డి,మండ్ల పెద్ద కాశయ్య ,షేక్ హస్మ తదితరులు పాల్గొన్నారు.

# హరీశ్‌రావుతో ఓవరాక్షన్

మొదటిపేజీ తరువాయి..

వాగ్వాదం చోటుచేసు కున్నది. ఈ క్రమంలో హరీశ్‌రావును పెడరెక్కలు పట్టి బలవంతంగా కారులోకి ఎక్కించే ప్రయత్నం చేశారు. అంతకు ముందు కౌశిక్‌రెడ్డి ఇంటి నుంచి మాజీ మంత్రి అనే కనీస మర్యాద లేకుండా హరీశ్‌రావును రెక్కలు పట్టుకొని బలవంతంగా కిందికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో హరీశ్‌రావును వాహనంలోకి ఎక్కిస్తున్న క్రమంలో తననెందుకు అరెస్టు చేస్తున్నారో? చెప్పాలని హరీశ్‌రావు ప్రశ్నించారు. పోలీసుల దగ్గర సమాధానం లేక, బలవంతంగా హరీశ్‌రావును పోలీసు వ్యానులోకి నెట్టి, నేరుగా గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో సుమారు పది గంటల వరకు హరీశ్‌రావు గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లోనే ఉంచారు.

# ఎర్రగొండపాలెంలో ముగిసిన జిల్లా కార్యవర్గ సమావేశం

- వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంపై పోరుకు సిద్ధమన్న కాంగ్రెస్ : గౌతు సత్యేంద్ర బాబు
- మార్కాపురం జిల్లాగా ప్రకటించాలంటూ కాంగ్రెస్ తీర్మానం : షేక్ సైదా
- ఎర్రగొండపాలెం సమన్వయకర్తను తొలగించాలి : షేక్ అబ్దుల్ ఖలీల్
- ఒంగోలులో పోతురాజు కాలువను పునరుద్ధించాలి : బి ఆర్ గౌస్
- ప్రభుత్వ పాల డైరీలను వెంటనే పునః ప్రారంభించాలి : పాలపర్తి విజేష్ రాజ్
- కొండేపిలో సంగమేశ్వర ప్రాజెక్టు ఏర్పాటు చెయ్యాలి : శ్రీపతి ప్రకాశం
- దర్శిలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు చేయాలి : కైపు వెంకటకృష్ణారెడ్డి
- చీమకుర్తి గ్రానైట్ క్వారీల పై ప్రభుత్వం చర్యలు చేపట్టాలి : బొడ్డు సతీష్

**(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్), బ్యూరో ఇంచార్జీ - నీలగిరివార్త :**
ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేతృత్వంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం విస్తృతస్థాయి జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా




కాంగ్రెస్ పార్టీ ప్రకాశంజిల్లా ఇన్చార్జి గౌతు సత్యేంద్ర బాబు పాల్గొన్నారు.ఈ యొక్క జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా సమస్యల పై విస్తృత స్థాయి సమావేశం హోరాహోరీగా సాగింది.ముఖ్యంగా ఎర్రగొండ పాలెం నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ చిలకా అనిల్ కుమార్ నాటినుండి నేటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అం దుబాటులోకి రాకపోవడం సిగ్గుచేటుగా భావిస్తూ,పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాలను సైతం ఎర్రగొండపాలెం లో వివిధ కార్యక్రమాలను కూడా నిర్వహించకపోగా,కనీసం ఎర్రగొండపాలెం సమన్వయకర్తగా నాటినుండి నేటికీ ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ఒక్క కార్యక్రమం కూడా స్థానికంగా చేపట్టలేని వలస నాయకుడ్ని తక్షణమే తొలగించి.. మంచి నాయకత్వ లక్షణాలు కలిగినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకున్ని ఎర్రగొండపాలెంకు సమన్వయకర్తగా నియమించాలంటూ ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీ ఎర్రగొండపాలెం నేతలందరూ కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఈ విధంగా జిల్లా కార్యవర్గ సమావేశం ముగిసింది.ఈ కార్యక్రమానికి ఎర్రగొండపాలెం మండల కన్వీనర్ షేక్ ఖాసింసా,జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ ఖలీల్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సొంఠి శ్రీనివాసరెడ్డి ప్రకాశంజిల్లా మహిళా విభాగపు జిల్లా అధ్యక్షురాలు షేక్ రిహానా భాను, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రవి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల మోసేబాబు పెద్దారవీడు నాయకులు మన్నెం ప్రసన్నరాజు, జిల్లా అధికార ప్రతినిధి వేణు రాజు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నలదాసు ప్రవీణ్ కుమార్, పెద్దారవీడు నాయకులు కొట్టారు కొండయ్య, కాంగ్రెస్ పార్టీ పొదిలి పట్టణ అధ్యక్షులు ముల్ల.జిలాని,కొనకలమిట్ల మండల పార్టీ అధ్యక్షులు ఇమ్మానియేల్ యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ మౌలాలి, నాయబ్ రసూల్, ఎర్రగొండపాలెం నాయకులు దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి, పోలు మరియమ్మ,పోలా అమల,మేండ్రగూటీ. బాల గురవమ్మ,మేండ్రగూటీ.శకుంతల, గార్లపాటి ఏసు మరియమ్మ,పోలు పద్మ,ఒచికు కరుణమ్మ, గార్లపాటి తిరుమలయ్య,గోగంటి ప్రభాకర్ రెడ్డి,మండ్ల పెద్ద కాశయ్య ,షేక్ హస్మ తదితరులు పాల్గొన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.